తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
04.12.2025
Follow :





## దొంగల బీభత్సం

### ఆలూర్‌లో 14 తులాల బంగారం, అరకిలో వెండి, రూ.లక్ష నగదు చోరీ

**ఆర్మూర్, డిసెంబర్ 2 (జనంసాక్షి):** ఆలూర్ మండల కేంద్రంలో తాళం వేసిన ఇంట్లో దొంగలు చొరబడి భారీ గా బంగారం,వెండి, నగదు,చోరీ చేసినట్టు బాధ్యత కుటుంబీకులు రాము తెలిపారు. కుటుంబీకుల వివరాల



ప్రకారం కట్టే మిషన్ పుల్లెల రాము అతని భార్య పిల్లలతో సహా నవంబర్ 27 గురువారం ఇంటి నుండి మధ్యాహ్నం వారి మామ దినకర్మలకు వేరే ఊరికి వెళ్లారు. తిరిగి డిసెంబర్ 2 మంగళవారం సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా గేటుకు వేసిన తాళం అంతే ఉంది.కానీ తలుపు కు వేసిన తాలాన్ని ఇనుపరాడితో దింపి పూర్తిగా ధ్వంసం చేసి ఇంట్లోకి చొరబడి బీరువా డ్రెస్సింగ్ టేబుల్ ను పగలగొట్టి అందులో ఉన్న బంగారు తీగే 4 తులాలు,14 తులాల బంగారం,వెండి రెండు కడేలు,మూర్తి విగ్రహాలు,పట్టే

మిగతా 2లో..

# మఫ్టీలో షీ-టీమ్స్ నిఘా

- మహిళల రక్షణ,భద్రత కోసం నిరంతరం శ్రమిస్తాం
- సోషల్ మీడియా మాధ్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలి..
- సీపీ అంబర్ కిషోర్ ఝా..



**గోదావరిఖని, జనంసాక్షి :** మహిళలు, యువతుల రక్షణ కోసమే షీటీం ఉందని, మహిళల రక్షణ, భద్రత పోలీసు బాధ్యత లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో షీ టీమ్స్ స్కూల్, కళాశాలలు, ఆఫీస్ లు ముగిసే సమయానికి స్కూల్స్, కళాశాల, బస్టాండ్ ప్రధాన కూడళ్ళ వద్ద ఎక్కువగా బాలికలు, మహిళలు ప్రయాణాలు చేసే సమయంలో వారిని ఏవైనా ఇబ్బందులు పెడుతున్నారా అని క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య సాధారణ జనాల వలె మఫ్టీ లో ఉంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మహిళల రక్షణ కోసమే షీటీం పని చేస్తుందని, కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో కేసు, గుడచ్, బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్య వచ్చినప్పుడు 100కు డయల్ చేస్తే తక్షణమే స్పందిస్తామన్నారు. టీ సేఫ్ యాప్, మహిళల భద్రత, రక్షణ చర్యలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్నామని వివరించారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, లేదా ఆన్లైన్ క్యూఆర్ కోడ్, వాట్సాప్ ద్వారా కూడా స్వీకరిస్తామన్నారు. ఎవరైనా వేధింపులు, అసభ్య ప్రవర్తన, మాట్లాడడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాలికలు, మహిళలు ఎక్కడ ఉన్నా భద్రతగా ఉండటం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. పోలీసు శాఖ మీకు అండగా ఉంటుంది. మీ భద్రత కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నాం, తప్పు చేస్తున్న వారి మీద చర్య తీసుకోవడానికి మీ సమాచారమే వారిపై చట్ట పరమైన చర్యలకు ఆధారం అన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితులలో లిరామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.నవంబర్2025 నెలలో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ వద్ద మొత్తం పిటిషన్లు 68,మొత్తం 68 పిటిషన్లలో 15 పిటిషన్లు రామగుండం షీ టీం వాట్సాప్ నంబర్ ద్వారా మరియు ప్రత్యక్షంగా షీ టీమ్స్ రామగుండం (పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు) కార్యాలయాలకు ఇవ్వబడినవి. 53 రెడ్ హ్యాండెడ్ పిటిషన్ ఎల్ యు,ఈ 15 పిటిషన్లలో ఎఫ్ ఐ ఆర్ 04, పెట్టీకేసులు 04, కౌన్సిలింగ్ నిర్వహణ 02, హెచ్చరించి వదిలివేసినవి

మిగతా 2లో..



## దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదు

### అడిషనల్ కమిషనర్ మారుతిప్రసాద్..

**గోదావరిఖని, జనంసాక్షి :** దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని ఆత్మస్థైర్యం..పట్టుదలతో ముందుకెళ్లాలని రామగుండం నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతీప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని మెప్మా ఆద్వర్యంలో బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందడానికి మహిళా స్వశక్తి సంఘాల తరహాలో దివ్యాంగులు సంఘాలుగా ఏర్పడాలని అన్నారు.ఐదుగురు దివ్యాంగులు కలిసి ఒక స్వయం సహాయక సంఘంగా ఏర్పడాలని అన్నారు.రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఈ తరహా 12 వికలాంగుల సంఘాలు చురుగ్గా పని చేస్తున్నాయని అన్నారు.పిఎం స్వనిధి పథకం ద్వారా కూడా రుణం పొంది చిరువ్యాపారాలు నిర్వహించుకునే అవకాశం ఉందని అన్నారు.దివ్యాంగులు సదరమ్ క్యాంపుకు హాజరై యుడిఐడి కార్డులు పొందాలని అన్నారు.ఈ దృవీకరణ పత్రాలు పొందడంలో ఇబ్బందులు

మిగతా 2లో..



## పింక్ బుక్‌లో ఎక్కిస్తున్నాం

### బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వార్నింగ్

**ఆర్మూర్,డిసెంబర్ 3(జనంసాక్షి):** నమస్తే ఆర్మూర్-జనతా గ్యారేజ్ కార్యక్రమంలో భాగంగా పీవీఆర్ అవినీతి భాగోతన్ని చూపించడానికి ఆర్మూర్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో బిఆర్ఎస్ నేత,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా పర్యటించారు.మున్సిపల్ ఆఫీసుకు వచ్చి పీవీఆర్ ఏర్పాటు చేసిన వాయిస్ రికార్డింగ్ సీసీ కెమెరాలు కనిపించడం ఏంటని జీవన్ రెడ్డి మండిపడ్డారు.సమాచార హక్కు చట్టం ప్రకారం అన్ని ఆధారాలతో ఆరోపణలు చేశానని సూటిగా సమాధానం చెప్పకుండా వ్యక్తిగతంగా విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.కాంగ్రెస్ నాయకుడి మాటలు విని అధికారులు జైలు పాలు కావద్దని హితవు పలికారు.ప్రజాధనం దోపిడీకి కారణమవుతున్న పలువురు అధికారుల పేర్లు తన జనతా గ్యారేజ్ లోని పింక్ బుక్ లో ఎక్కిస్తున్నానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరెంధర్,మాజీ కౌన్సిలర్ చక్రు,సీనియర్ నాయకులు పోల సుధాకర్,రాజేశ్వర్ రెడ్డి,సుంకరి రవి,శ్యామ్,పృథ్వి, మీర శ్రావణ్,మహేష్,అజీమ్,మాలిక్ బాబా,అర్షద్, లతీఫ్,సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్

**గంభీరావుపేట, డిసెంబర్ 03 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట స్థానిక ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. కేజీ టూ పీజీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం మెనూపై ఆరా తీశారు.కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

### గుత్పలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్ బ్యూరో, జనంసాక్షి. డిసెంబర్ 03 : ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగ్రత్తతో వ్యవహరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మాక్లూర్ మండలం గుత్ప గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి రోజు సర్పంచ్, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్ల వివరాలను వెంటవెంటనే రోజు వారీగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి ఉండాలన్నారు.



## హిందూ దేవుళ్ళపై సీఎం వ్యాఖ్యలు సరికాదు

**మండిపడ్డ బిజెపి నాయకులు**

**వేములవాడ, డిసెంబర్ 3(జనంసాక్షి):** హిందూ దేవుళ్ళపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డ బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు కపట నాటకాలను మరొకసారి తేటతేల్లం చేస్తూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళ పట్ల వ్యంగంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే అదే దేవుళ్ళ చుట్టూ 108 ప్రదక్షిణలు చేసిన అతని పాపం పోదని అన్నారు. రాష్ట్ర ఎన్నికల అప్పుడు మరి దేవుండ్ల పై ఆనలు వేసింది మర్చిపోయారని ఎద్దేవా చేశారు. దైవం పట్ల అలా మాట్లాడినందుకు కర్మ ఫలితం అనుభవించక తప్పదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫతేపూర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవం



**బోధన్(జనంసాక్షి):** ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చూసి గ్రామ ప్రజలు సర్పంచ్ అభ్యర్థి షేక్ నూర్ అహ్మద్, ఉప సర్పంచ్ గా షేక్ మోసిన్, గ్రామంలోని 8 వార్డులు కాంగ్రెస్ పార్టీ తరపున బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్తేపు శంకర్, అల్లె రమేష్, బుయ్యాన్ సురేష్, డిస్కో సాయిలు, ఖాజాపూర్ అశోక్, అనిల్

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు



బోధన్ (జనంసాక్షి):బోధన్ భవిత కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాకాసీపేట ప్రధానోపాధ్యాయులు సందీప్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను క్రమం తప్పకుండా భవిత కేంద్రానికి తీసుకువస్తూ, వారికి అందిస్తున్న సేవలను మరింతగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు కేంద్రంలో ప్రతిరోజూ ఫిజియోథెరపీ మరియు ప్రత్యేక పాఠ్యాంశాల బోధన జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ లంక రవి మాట్లాడుతూ, వికలాంగత ఒక అడ్డంకి కాదు అదొక అసాధారణమైన శక్తిని చూపించే అవకాశం. గౌరవం, హక్కులు అందరికీ సమానమే" అని సందేశాన్ని ఇచ్చారు. వికలాంగ విద్యార్థులను గుర్తించి, వారిని ఆత్మవిశ్వాసం కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు సమాజం ముందుకు రావాలన్నారు. సిఆర్పి విజయ్ మాట్లాడుతూ, సమాజంలో చాలామంది వికలాంగతను లోపంగా చూస్తారని, కానీ అది నిజానికి ఒక భిన్నత్వం మాత్రమేనని, వారి సామర్థ్యాలు వేరే కోణంలో బయటపడతాయని తెలిపారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ లంక రవి కొయ్యాడ శ్రీనివాస్ ప్రత్యేకంగా 30 మంది విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు రాజలక్ష్మి, రజనీ, బాలలక్ష్మి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నగేష్, సిఆర్పిలు దేవానంద్, యూసుఫ్, విజయ, రమేష్, శివానంద, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే మిల్లులకు తరలించాలి

**● అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**

మేడిపల్లి,డిసెంబర్ 3 (జనంసాక్షి):ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని,బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలోని కాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, రంగాపూర్ గ్రామం, కోరుట్ల మండల కేంద్రంలో రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంటది వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. రైతులు తేమ శాతంను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. గోనె సంచుల



కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు. రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు. కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య, క్లస్టర్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి సైబర్ సారధి కావాలి

**ఎస్ఐలు రమేష్, అనూష..**

**గోదావరిఖని, జనంసాక్షి :** 'తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 6 వారాల రాష్ట్రవ్యాప్త సైబర్ భద్రత ప్రచార కార్యక్రమం లో భాగంగా మొదటి వారం లోని సైబర్ సారధి తీమ్ లోని 1930 హెల్ప్‌లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్, తక్షణమే ఫిర్యాదు చేస్తే (పి. ఓ. హెచ్) (ప్రోసీడింగ్స్ ఆన్ హోల్డ్) అమలు అవుతుంది, ప్రతిరోజూ ఎన్ని కాల్స్ అందుతున్నాయ్. ప్రతిరోజూ ఎంత మొత్తంలో డబ్బు నష్టం జరుగుతోంది. ఏఐ చాట్‌బాట్ / ఎఐ ఏజెంట్‌ను ఉపయోగించడం ద్వారా రిపోర్టింగ్ సమయాన్ని ఎంత తగ్గించగలం అనే అంశాల పై విద్యార్థుల్లో సైబర్ అవగాహన పెంపునకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రమేష్, కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల, ఎస్ఐ అనూష బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల శారదానగర్, ఇండో అమెరికాన్ స్కూల్ లలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు సైబర్ నేరాలు, భద్రతా చట్టాలు, డిజిటల్ హైజీన్‌పై అవగాహన కల్పించేందుకు 'సైబర్ సారధి' పేరుతో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ అనూష, విద్యార్థులతో మాట్లాడుతూ సైబర్ నేరాల నివారణకు ఉపయోగపడే తాజా సాంకేతిక పద్ధతులు, ఎఐ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) వినియోగం గురించి, ఆన్‌లైన్ ఫ్రాడ్స్, ఫైనాన్షియల్ స్కామ్‌లు, ఫోన్/యాప్ ద్వారా మోసాలు జరిగినప్పుడు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని, ఇది దేశవ్యాప్తంగా పనిచేసే అత్యవసర హెల్ప్‌లైన్ అని విద్యార్థులకు తెలియజేశారు. ఏదైనా సందర్భంలో సైబర్ నేరగాళ్ళ చేతిలో బాధితులు మోసపోయినప్పుడు గోల్డెన్ అవర్‌లో ఇచ్చే కంప్లైంట్ వల్ల డబ్బులు ట్రాక్ చేసి నిలిపివేయడం చాలా వేగంగా సాధ్యమవుతుందని గోల్డెన్ అవర్ రిపోర్టింగ్' ప్రాముఖ్యత గురించి సైబర్ మోసాలు జరిగిన వెంటనే మొదటి 1 గంట సమయం అత్యంత కీలకం అని తక్షణం కంప్లైంట్ ఇవ్వడం వల్ల లాస్ రికవరీ అవడానికి అవకాశం ఎక్కువ అని అవగాహన కల్పించారు. చాట్‌బాట్ ద్వారా సైబర్ భద్రత గురించి వివరిస్తూ ప్రస్తుత తరానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్‌బాట్స్ ఎలా సహాయపడతాయో ప్రత్యేకంగా వివరించారు. సోషల్ మీడియా సేఫ్టీ, డేటా ప్రైవసీ, పాస్‌వర్డ్ మేనేజ్‌మెంట్‌లపై అవగాహనా కల్పించారు. విద్యార్థులకు సైబర్ నేరగాళ్ళ నుండి సేఫ్టీ గైడ్‌లైన్స్ సూచనలు చేశారు సైబర్ వారియర్ సిబ్బంది, బ్లూ క్లోట్స్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్, టీచర్స్, పాల్గొన్నారు.




## దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదు

ఎదురయితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సంధర్భంగా కేక్ కట్‌చేసి అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, సెక్రెటరీ ఉమా మహేశ్వరరావు, మెప్మా టిఎంసి మౌనిక, కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు , వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు సంతోష, ఉమ, సిఓలు తదితరులు పాల్గొన్నారు.

## మఫ్టిలో షి- టీమ్స్ నిఘా

05,షీ టీమ్స్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల్లో పబ్లిక్ ఉండే ప్రాంతాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 60 మంది ఆఖతాయి లను పట్టుకుని పెట్టీకేసులు నమోదు చేసి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి హెచ్చరించడం జరిగింది. మొత్తం 53 రెడ్ హ్యాండెడ్ కేసుల్లో పెట్టీకేసులు 05, కౌన్సిలింగ్ 26, హెచ్చరించి వదిలివేయడం 22, నవంబర్ 2025 లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు. పెద్దపల్లి జిల్లా 29, మంచిర్యాల జిల్లా 34, మొత్తం 63,నవంబర్ 2025 లో సందర్శించిన హాట్ స్పాట్స్,పెద్దపల్లి జిల్లా 117, మంచిర్యాల జిల్లా 115, మొత్తం 232 అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

## దొంగల బీభత్సం

గొలుసులు,సుమారు అర్ధ కిలో వెండి, అలాగే లక్ష రూపాయలు నగదు చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుని ప్రారంభించినట్లు తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థిగా ఏళ్ల బాల్ రెడ్డి నామినేషన్



ముస్తాబాద్ డిసెంబర్ 3 (జనంసాక్షి):ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ లో నామినేషన్ వేయడం జరిగింది ఆయన వెంట భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు మద్దతుతో మద్దతుదారులతో సింగిల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు మట్ట రమణ రెడ్డి ,ఓరుగంటి తిరుపతి, మాజీ ఎంపీటీసీలు కుక్కల దేవేందర్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ ,గజ్జల రాజు, దుబ్బాక స్వేచ్ఛ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగుల రాజేశం, షీల ప్రశాంత్, ముచ్చిడి బాల్రెడ్డి, అనిల్ రెడ్డి, మహేందర్ రెడ్డి ,మిరుదొడ్డి భాను ముదునూరి భాను, తలారి నర్సింలు, మచ్చ కొమురయ్య, సద్ది మధు, రెడ్డి పార్థ సారధి పంతులు మట్ట రాణి, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏళ్ల బాల్ రెడ్డి ట్లాడుతూ ముస్తాబాద్ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని ప్రజలను కోరుతున్నాను. మీకే సమస్య ఉన్న నా సమస్యగా భావించి 24 గంటలు మీకు అందుబాటులో ఉండి అందుబాటులో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేక పథకాలు ప్రతి ఇంటికి అందించే విధంగా కృషి చేస్తాను. నాకు సర్పంచికి అవకాశం వచ్చినందున మంచి మెజార్టీతో గెలిపించి నాకు సహకరించగలరు అన్నారు మీరు నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించగలరని కోరుచున్నాను.

## జీవరాసుల అభివృద్ధి కోసం చెరువుల ఆధునికరణ

**పారుపల్లి చెరువు పరిశీలించినజిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు**

**ముత్తారం (జనంసాక్షి):**దేశంలో జీవరాసుల పునరావృతం చేయాలని దేశ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు తెలిపారు.బుధవారం ముత్తారం మండలంలోని పారుపల్లి చెరువును అదనపు కలెక్టర్ డి.వేణు,ఇరిగేషన్ ఇఇ బలరాం, ఫారెస్ట్ జిల్లా అధికారి శివయ్యలు సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చి ఆదేశాల మేరకు జిల్లాలో సుమారు 247 చెరువులను గుర్తించామని, వాటిని కాపాడుతూ,అభివృద్ధి చేసేందుకు తగు విధమైన చర్యలు తీసుకోనున్నామని తెలిపారు.చెరువు శికం భూములను కాపాడేందుకు, చెరువుకు చేపట్టాల్సిన మరమ్మత్తులు,చేపల పెంపకం, నీటి వసతుల రూపకల్పన,జీవ వైవిద్యాన్ని కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి,డిఇ రాజేంద్ర ప్రసాద్, పంచాయతీ రాజ్ ఎఇ జగదీష్,ఇరిగేషన్ ఎఇ సమీయోద్దీన్‌లతోపాటు వర్క్ ఇన్‌స్పెక్టర్లు రమేష్,మల్లేష్ తోపాటు వివిధ శాఖల అధికారుల తోపాటు తదితరులు పాల్గొన్నారు.





## నామినేషన్ దాఖలు చేసిన జోగు సురేష్

గంభీరావుపేట డిసెంబర్ 03 (జనంసాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో మూడోదశ నామినేషన్ల భాగంగా మొదటి రోజు నామినేషన్లు కాంగ్రెస్ పార్టీ చెందిన జోగు సురేష్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భాజా భజంత్రీలతో, గ్రామపం చాయతీ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు, ఆయన మాట్లాడుతూ లింగన్నపేట గ్రామ ప్రజలు అక్కచెల్లెళ్లు నన్ను గ్రామ సర్పంచిగా ఆశీర్వదించాలని, గ్రామానికి సంబంధించిన ఏ సమస్యలు వచ్చిన ముందుండి తీరుస్తానని, యువతకు కావలసిన మినీ స్టేడియం, గ్రంథాలయం అధికార పార్టీ కాంగ్రెస్ సహాయంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ప్రతి ఒక్కరూ నన్ను ఆశీర్వదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో జోగు సురేష్ తో పాటు మండల యువజన అధ్యక్షులు, స్వామి కాంగ్రెస్ నాయకులు యువత ప్రజలు పాల్గొన్నారు

## రామగుండం ఏఆర్‌టీ సెంటర్‌లో వరల్డ్ ఎయిడ్స్-డే వేడుకలు..



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జీజీహెచ్) గోదావరిఖని ఏఆర్‌టీ కేంద్రంలో డిసెంబర్ 1 వ తేదీ వరల్డ్ ఎయిడ్స్-డేను పురస్కరించుకుని అవగాహన. .అభినందన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టీపీ. దయాల్‌సింగ్, ఆర్ఎంఓ డాక్టర్ కృపాబాయి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఏఆర్‌టీ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ అలేఖ్య, డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతినెల సక్రమంగా మందులు తీసుకుంటూ, సకాలంలో రక్తపరీక్షలు చేయించుకుంటూ ఉన్న రోగుల్లో ఉత్తమ పేషెంట్లను ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.అంతేకాక ఏఆర్‌టీ సెంటర్‌లో సేవలందిస్తున్న ఉద్యోగులకు అభినందన సర్టిఫికేట్లు అందజేశారు.ముఖ్యఅతిథులు మాట్లాడుతూ హెచ్ఐవీ అంటే చావు అనే అపోహలు ఇప్పటికీ ఉన్నాయ న్నారు. అలాంటి వారికి ఏఆర్‌టీ సెంటర్‌లో కౌన్సిలింగ్ చేస్తూ వారు సాధారణ మనుషుల్లానే ఆరోగ్యంగా జీవించగలరని వివరించారుమెడికల్ సూపరింటెం డెంట్ డాక్టర్ టి.పి.దయాల్‌సింగ్, ఆర్ఎంఓ డాక్టర్ కృపాబా యి, ఏఆర్‌టీ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ అలేఖ్య, డాక్టర్ నీలిమ, డీఐఎస్ శ్రీనివాస్, ఏఆర్‌టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ చారి వర్ధంతి

**ముస్తాబాద్ డిసెంబర్ 3 (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతచారి ఘనంగా నివాళులు అర్పించారు. అధ్యక్షులు నర్మల సద్గుణ చారి మాట్లాడుతూ తుది దశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంత్ చారి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కల్వకుంట రాజు, ఆలయ చైర్మన్ ఒరగంటి తిరుపతి, రాజా నందం, గంగాధర్ ,సత్యం ,రవి ,బ్రహ్మాచారి, ఎల్ల బాల్ రెడ్డి కోల కృష్ణ, సుంచు మల్లయ్య పాల్గొన్నారు



# 'ఖని'లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని, జనంసాక్షి :**
వర్బ్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఆర్‌జీ-1 జీఎం కాలనీ గోదావరి కళా ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆర్జీ-1 యస్.ఓ.టు జియం చంద్రశేఖర్ హాజరు పిల్లల పరుగుపందెం అటల పోటీలకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా యస్.ఓ.టు జియం మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులైన పిల్లలలో గడపటం ఎంతో ఆనందంగా ఉందని అధికారులు తెలిపారు.కార్యక్రమం నిర్వహించుకోవటం ద్వారా దివ్యాంగులైన పిల్లలలో ఉత్సాహాన్ని నింపడానికి వారిలో ప్రతిభ పాఠవాలు మెరుగుపర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.వారితో ఆటల పోటీల ద్వారా వారిలో ఆత్మస్థైర్యం నింపినవాళ్ళమవుతామని తెలిపారు.వారిని సమాజంలో ఒకరిగా వివిధ అంశాలలో మెలకువలు నేర్పి వారిలో దాగి ఉన్న గ్రహణ శక్తిని ప్రోత్సహించటానికి దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయబడినదని తెలిపారు. మానసిక వికలాంగుల



అభ్యున్నతికి తమ వంతు సహాయసహకారం సింగరేణి సంస్థ అందిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా వారికి వివిధ పోటిలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేయడం జరిగినది.అనంతరం మనో చైతన్య విద్యార్థులచే వివిధ డ్యాన్సులు, మ్యుజికల్ చైర్, బాల్ ఇన్ డి బాస్కెట్, పరుగుపందెం ఆటలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మనోచైతన్య నిర్వాహకులు డి.కృష్ణకుమార్, ఎఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం,అధికారుల సంఘం ప్రతినిధి శ్రావణ్‌కుమార్, డివై.పియం వేణు,వర్బ్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ కార్యదర్శి హన్మంతరావు, సెక్యురిటి అధికారి వీరారెడ్డి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్,మనోచైతన్య బోధనా సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

మేడిపల్లి,డిసెంబర్ 3 (జనంసాక్షి): జగిత్యాల జిల్లాలో మేడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులకు సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు,గంజాయి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై కలిగే నష్టం గూర్చి, షీ టీం, సోషల్ మీడియాపై నియంత్రణ గూర్చి, విద్యార్థుల యొక్క క్రమశిక్షణవల్ల వారి భవిష్యత్తు లక్ష్యాల నుండి ఎదుగుదల గూర్చి ఈ కార్యక్రమంలో వివరించారు.

## దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేలా క్రీడా పోటీలు

**మండల విద్యాధికారి దేవిసింగ్**

**పిట్లం డిసెంబర్ 03(జనంసాక్షి):**పిట్లం మండల కేంద్రంలోని భవిత సెంటర్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వారి ఆత్మస్థైర్యాన్ని నింపేలా క్రీడా పోటీలు నిర్వహించామని మండల విద్యాధికారి దేవిసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష తరపున వస్తున్న అన్ని సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగుల పిల్లల పట్ల చులకన చూడవద్దని మరియు వికలతత్వం శరీరానికే కానీ మనసుకు కాదు అని అన్నారు. విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులకు తన వంతు సహాయంగా కంబాపూర్ ప్రధానోపాధ్యాయులు మారుతి నోట్ బుక్స్, పెన్సిల్, రేజర్లు, అందరికీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ పి కమల్ కిషోర్, స్పెషల్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, మరియు స్పెషల్ ఎడ్యుకేటర్ గంగాధర్, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






## సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ముందంజ

**పిట్లం డిసెంబర్ 03(జనంసాక్షి)**
సామాజిక సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.పిట్లం మండల కేంద్రంలోని గడి హనుమాన్ మందిరం వద్దగల వ్యాక్సిన్ సెంటర్ కి 4 కుర్చీలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, కార్యదర్శి బాలు, కోశాధికారి మారుతి రెడ్డి, డిసి లక్ష్మీనారాయణ, సభ్యులు చంద్రశేఖర్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను చాటిన స్కౌట్స్ అండ్ గైడ్స్..

**గోదావరిఖని, జనంసాక్షి :** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన 19వ నేషనల్ జంబూరిలో నవంబర్ 23 నుండి 29 వరకు జరిగిన వివిధ రకాల ఆక్టివిటీస్‌లో స్కౌట్స్ 15 మంది అండ్ 8 గైడ్స్,యూనిట్ లీడర్లు 12 మంది మొత్తం 35 మంది భారత్ సౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఇందులో రామగుండం ఏరియా-1 నుండి 4 స్కౌట్స్, 5 గైడ్స్, భూపా లపల్లి నుండి 2 స్కౌట్స్ గైడ్స్ యూనిట్ లీడర్లు బుచ్చ య్య, దేవేందర్, కుమార్, లక్ష్మికుమారి పాల్గొన్నారు. ఈ జంబోరీలో స్కౌట్స్ అండ్ గైడ్స్ అందరు నేషనల్ లెవెల్‌లో వారి ప్రతిభను చాటారు.వీరు కట్టిన పయనరింగ్ ప్రాజెక్ట్‌కు బి-గ్రేడ్, క్యాంపు క్రాఫ్ట్‌కు ఏ-గ్రేడ్, క్యాంపు ఫైర్ ఏ-గ్రేడ్ వచ్చింది.ఈ కార్యక్రమానికి సహకరించిన సింగరేణి యాజమాన్యానికి, రామగుండం ఏరియా-1జీఎం లలిత్‌కుమార్,జీఎం పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పివో హనుమత్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.






## ఫారెస్ట్ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

**అధ్యక్షులు సుంకర విజయకుమార్**

**గోదావరిఖని, జనంసాక్షి :** గత కొన్ని రోజులుగా సింగరేణి ఫారెస్ట్ కాంట్రాక్టర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా ఫారెస్ట్ టెండర్లు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్స్ అందరూ కలిసి సింగరేణి ఫారెస్ట్ డెవలప్మెంట్ కాంట్రాక్టర్స్ 'సింగరేణి ఫారెస్ట్ డెవలప్మెంట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్' రిజిస్ట్రేషన్ నెంబర్ 762 ఆఫ్ 2025 పేరుతో నూతన యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు.యూనియన్ మొదటి జనరల్ బాడీ సమావేశం బుధవారం గోదావరిఖనిలో నిర్వహించారు.జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షునిగా స్థానిక శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కానసింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా యూనియన్ అధ్యక్షునిగా సుంకర విజయకుమార్,ప్రధాన కార్యదర్శిగా సాదినేని సదానందం, ఉపాధ్యక్షులుగా మారుతి శ్రీనివాసరావు,గుడి నారాయణరెడ్డి అన్నం రమేష్, కోశాధికారిగా పిట్టల శివకృష్ణ, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.కె జాన్మాన్, సెక్రటరీగా ఏ.ప్రభాకర్‌రెడ్డి,ఎం.శ్రీనివాస్, వి.రమేష్ రావు, జాయింట్ సెక్రటరీగా వి.అంజయ్య, కళాధర్‌రెడ్డి, ఎం.సుధాకర్,ఎస్.రాజయ్య, యూనియన్ సలహా దారుడిగా వంగ వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాలో ఉన్న అన్ని ఏరియాల ఫారెస్ట్ కాంట్రాక్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి ఇతర పార్టీలకు లేదు

**నేటి రైజింగ్ బహిరంగ సమావేశాన్ని జయపద్రం చేయాలి**

**పట్టణ కాంగ్రెస్ శ్రేణులు మారెల్లి రాజిరెడ్డి, జీ. రాజేష్**

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 03 (జనంసాక్షి) :**
రామగుండం నియోజక వర్గం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ని, కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి ఇతర పార్టీలకు లేదని పట్టణ కాంగ్రెస్ శ్రేణులు మారెల్లి రాజిరెడ్డి, జీ, రాజేశ్‌లు అన్నారు. బుధవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇతర పార్టీ నాయకులు రామగుండం నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వడం లేదన్నారు. అలాగే రామగుండం ప్రాంతానికి 800మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞాపన మేరకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం తెలిపిందన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు ఔట్ సోర్సింగ్ ద్వారా వివిధ విభాగాల్లో ఉద్యోగాలు పెట్టించారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలకు అందించే సబ్సిడీ రుణాలను త్వరగా వచ్చే విధంగా కృషి చేశారని, తెలిపారు. అదే బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కాలంలో ఏం అభివృద్ధి చేశారో తెలుపాలన్నారు. మక్కాన్‌సింగ్ నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధితో ముందుకెళ్లుతున్నారని దాన్ని చూసి కొందరు నాయకులు మతిస్థిత కోల్పోయి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే పదవి చేపట్టి నేటి రెండు సంవత్సరాలు పూర్తయి మూడవ సంవత్సరంలోకి అడిగితున్న సందర్భంగా నేడు గోదావరిఖని చౌరస్తాలో సాయంత్రం రైజింగ్ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా కాలనిలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఎమ్మెల్యే నియోజక వర్గం అభివృద్ధి, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. సమావేశంలో సాగంటి శంకర్, అనుము రాములు, మల్లారెడ్డి తిరుపతి రెడ్డి, దేవనపల్లి చక్రపాణి, నాచగోని దశరథమ్ గౌడ్, మోతుకు అవినాష్, మార్కరాజు, పి. ప్రశాంత్‌గౌడ్, వి. సురేష్, పాల్గొన్నారు.



# అధికారి తీరుపై కౌలు రైతుల ఆగ్రహం




**ముత్తారం డిసెంబర్ 03(జనం సాక్షి):**వరి పంట కొనుగోలు కేంద్రంలో విక్రయించడం కోసం వ్యవసాయ అధికారి వద్ద వెళ్తే వారు వ్యవరించే తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ముత్తారం మండల ఐకేపీ,పిఏసిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది.మద్దతు ధరతో వరి పంట కొనుగోలు చేయాలని రైతులకు ఇబ్బందులు కలుగకుండా వరి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.కాని వరి పంట కొనుగోలు కేంద్రాలలో విక్రయించేందుకు రైతు వేదికలోని వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లి కౌలు రైతులను నమోదు చేసుకోవాలని తెలుపడంతో రైతులు కౌలు ఫామ్,ఓటీపీ వంటి సంబంధిత అంశాలపైన మండలంలోని ఓ క్లస్టర్ సంబందించిన ఏఈవో వ్యవహారిస్తున్న తీరుపైన రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌలు రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు కోరడం తోపాటు ఏఈవో పైన తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## గర్రెపల్లి మోడల్ స్కూల్ ను,సందర్శించిన ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం



**సుల్తానాబాద్,డిసెంబర్ 03(జనంసాక్షి) :** మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్ ను గంగాధర మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మ,అధ్యక్షతన వారి బృందం మోడల్ స్కూల్ ను సందర్శించారు. అందులో భాగంగా ఉదయం ఉపాధ్యాయుల బోధన, వారి యొక్క లెసన్ ప్లాన్స్, బేస్ లైన్ టెస్ట్, ఎస్ ఏ1పరీక్ష పేపర్స్ వారు చూడడం జరిగింది. మధ్యాహ్నం సమయంలో ఫిజిక్స్ ల్యాబ్, బయాలజీ ల్యాబ్,,కెమిస్ట్రీ ల్యాబ్స్ ను లైబ్రరీ, బ్యూటీ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ లను మధ్యాహ్న భోజన విధానం తీరు పరిశీలించారు. మోడల్ స్కూల్లో పరిశుభ్రతను విద్యార్థుల క్రమశిక్షణ ను చూసి వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ గోల్డీ బల్బీర్ కౌర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నామినేషన్లు 31 వార్డు మెంబర్లు 84. ఎంపీడీవో దివ్యదర్శనరావు



**సుల్తానాబాద్,డిసెంబర్ 03(జనంసాక్షి) :** మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు గాను బుధవారం సర్పంచ్లకు వార్డు సభ్యులకు నామినేషన్లు స్వీకరించగా, సర్పంచ్ నామినేషన్లు 31 స్వీకరించగా, వార్డు సభ్యుల నామినేషన్లు 84 మండల వ్యాప్తంగా స్వీకరించినట్లు ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలిపారు. అన్ని గ్రామాలలో సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్లకు అన్నిసౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ , తహసిల్దార్ గిరి,తో పాటు ఎంపీడీవో దివ్యదర్శనరావు పరిశీలించారు.

## ఘనంగాప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**సుల్తానాబాద్,డిసెంబర్ 03(జనంసాక్షి) :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మండల వనరుల కేంద్రం సుల్తానాబాద్ నందు ఘనంగా నిర్వహించడం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని దివ్యాంగుల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనగా, వీరికి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.తల్లిదండ్రులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ,హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎస్.రత్నాకర్ రెడ్డి, గర్ల్స్ హై స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం టి.దివాకర్, తదితరులు పాల్గొనగా,ఈ సందర్భంగా హెచ్ఎం రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వం దివ్యాంగులకు మెరుగైన విద్యా సౌకర్యాలను కల్పిస్తూ, ఉపకరణాలను అందిస్తుందని, సంవత్సరం పొడవున ఫిజియోథెరపీ క్యాంప్స్ నిర్వహి స్తున్నందున వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ గౌసియా ఖాతున్నిసా భాను ఐఇఆర్పి లు సత్తయ్య, కరుణశ్రీ, సీఆర్పీలు సదానందం, రామచంద్రం, కిరణ్ కుమార్, మంజుల, ఎం ఐ ఎస్ ప్రియాంక, సి సి ఓ రజియ బేగం పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిక.. పార్థసారథి రాజ్ పంతులు



**గంభీరావుపేట డిసెంబర్ 3( జనం సాక్షి)**బీరాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసులో బుధవారం రోజు కేటీఆర్ ఆదేశాల మేరకు నాస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు ఆధ్వర్యంలో ఊరు పురోహితుడు రాచర్ల పార్థసారథి రాజు పంతులు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు, ఆయన మాట్లాడుతూ, గంభీరావుపేట పట్టణ అభివృద్ధి కొరకు, పార్టీలో చేరానని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, టౌన్ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, మండల అధ్యక్షురాలు, కళావతి రెడ్డి, వెంకటస్వామి గౌడ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మంథని డివిజన్‌లో నాలుగు గ్రామాలకు సర్పంచుల ఏకగ్రీవం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ పరిధిలో నాలుగు గ్రామాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులు ఏకగ్రీవమయ్యారు. పోటీగా నామినేషన్ వేసిన అభ్యర్థులు ఆయా గ్రామాల్లో తమ నామినేషన్లను స్వచ్ఛందంగా ఉపసంహరించుకోవడం, బరిలో ఒక్కరే అభ్యర్థి మిగలడంతో ఆయా గ్రామాల ఎన్నికల అధికారులు వారిని సర్పంచ్ లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఇందులో రామగిరి మండలం చందనాపూర్ గ్రామ సర్పంచ్ గా కొండ మంజుల శ్రీనివాస్ ,మంథని మండలంలోని నాగారం గ్రామ సర్పంచ్ గా బెల్లంకొండ శ్రీదేవి, తోటగోపయ్యపల్లి దొబ్బల రమేష్, మైదుపల్లి గ్రామ సర్పంచ్ గా సంపంగి లక్ష్మణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## బైరి నరేష్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం



**చిగురుమామిడి డిసెంబర్3 (జనం సాక్షి):**సామాజిక ఉద్యమకారుడు ,మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షుడు బైరి నరేష్ అక్రమ అరెస్టును ఖండిస్తూ మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం మండల నాయకుడు బోయిని శ్రావణ్ కుమార్ బుధవారం చిగురు మామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో తీవ్రంగా ఖండించారు.ఇటీవల గద్వాల్ లో ఓ పెళ్లికి హాజరు కావడానికి వెళుతున్న బైరి నరేష్ ను ముందస్తు వారెంట్ లేకుండా అరెస్టు చేయడం పౌరుల స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని ఇది రాజ్యాంగ వ్యతిరేక మైన చర్య అని,మూఢ నమ్మకాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ సమాజంలో మార్పు తేవడానికి కృషి చేస్తున్న సామాజిక వేత్తల అక్రమ అరెస్టులను గ్రహించి ఎక్కడికక్కడ ఖండించాలన్నారు.

## సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 3 ( జనం సాక్షి)** సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణ గురించి విద్యార్థులకు బుధవారం సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. "సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పని సరి అని డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు. ప్రస్తుతం వ్యాపార పెట్టుబడులు, ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్, %ఖ్రూా% స్కామ్‌ల పేరుతో జరుగుతున్న మోసాలు అత్యధికంగా నమోదు అవుతున్నయని , సైబర్ ఫిర్యాదు లో ,ఆర్థిక నష్టాల పరంగా ఎక్కువ కేసు లు నమోదు అవుతున్నాయని అన్నారు.అంతే కాకుండా ప్రస్తుత కాలంలో వాట్స్అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ యెక్క కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు సమాజానికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు . ఉపాధ్యాయులు కూడా సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.ఈ యెక్క కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ, దినేష్, సైబర్ క్రైమ్ సిబ్బంది మరియు ఉపాధ్యాయులు, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు స్వంత గ్రామంలో సర్పంచ్, వార్డు మెంబర్లు ఏకగ్రీవం



**ఎడపల్లి, డిసెంబర్ 3 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం బాపూ నగర్ గ్రామ సర్పంచ్ నగునూరి అనురాధతో పాటు ఎనిమిది మంది వార్డ్ మెంబర్లు ఏకగ్రీవమయ్యారు. ఈ మేరకు బుధవారం ఎన్నికల అధికారులు వారికి ఏకగ్రీవ పత్రాలను అందించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈరంటి లింగం స్వంత గ్రామం కావడంతో పాటు బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని అన్ని వర్గాలను ఏకతాటిపై తీసుకుని వచ్చి గ్రామానికి చెందిన నగనూరి అనురాధ శేఖర్ ను సర్పంచ్ గా మిగతా 8 వార్డులకు సైతం ఒక్కొక్కరితో నామినేషన్ వేయడంతో ఎట్టకేలకు సర్పంచు, వార్డ్ మెంబర్లు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ మేరకు సర్పంచు వార్డు మెంబర్ల ఏకగ్రీవానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈరంటి లింగంను ఎడపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి గ్రామస్తులు అభినందించారు.



## బిఆర్ఎస్,బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**చిగురుమామిడి డిసెంబర్03 (జనంసాక్షి):**సీఎం రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పర్యటన సందర్భంగా పోలీసులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్యను,బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ను,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ను బుధవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మాట్లాడుతూ పోలీసులు కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా మారి ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేయడం పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విఫలమయ్యారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ముదిమాణిక్యం మాజీసర్పంచ్ జక్కుల రవీందర్,బిజెపి నాయకులు పైడిపల్లి శ్రీనివాస్, కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు రామోజు రాజకుమార్ తదితరులు ఉన్నారు.

## పెద్ద కురుమ పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం

**చొప్పదండి, డిసెంబర్ 3 (జనం సాక్షి):** చొప్పదండి మండలంలోని పెద్ద కురుమ పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెద్ద కురుమ పల్లె గ్రామ సర్పంచ్ జనరల్ మహిళలకు కేటాయించగా ఏడుగురు నామినేషన్ వేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి మిగతా ఆరుగురు ఉపసంహరించుకోవడంతో గ్రామ సర్పంచ్ గా మాఊరం సుగుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రెండు రోజుల క్రితం దేశాయిపేట గ్రామ సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మండలంలో రెండు గ్రామ సర్పంచుల స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి.చొప్పదండి మండలం దేశాయిపేట సర్పంచితో పాటు 8 వార్డులు, పెద్దకురుమపల్లి సర్పంచి, 8 వార్డులకు గాను 5 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. దేశాయిపేట గ్రామ సర్పంచి బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో వడ్లకొండ తిరుమలతో పాటు 8 వార్డులకు ఒకరు చొప్పున నామినేషన్ వేయడంతో వారందరూ ఏకగ్రీవమయ్యాయి.

# పీచుపల్లిలో సర్పంచ్ పదవి ఏకగ్రీవం

- బీజేపీ బలపర్చిన అభ్యర్థి సామ రాజిరెడ్డి ఒక్కరే నామినేషన్.
- అభివృద్ధి కోసం రూ.10 లక్షల నిధులు
- కేటాయిస్తానని కేంద్ర మంత్రి బండి హామీ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 03(జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండో విడత నామినేషన్ల దాఖల పర్వం పూర్తయింది. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం పీచుపల్లి గ్రామంలో సర్పంచ్ పదవికి బీజేపీ బలపర్చిన సామ రాజిరెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల గడువు కూడా ముగియడంతో సామ రాజిరెడ్డి ఎన్నిక ఏకగ్రీవం లాంఛనమే కానుంది. సర్పంచ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే ఆ గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులను కేటాయిస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించిన విషయం తెలిసిందే. జిల్లాలో బీజేపీ పక్షాన తొలి ఏకగ్రీవం కావడంతో ఇచ్చిన మాట మేరకు ఆయా నిధులను అందజేస్తానని బండి సంజయ్ తెలిపారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఎన్నికల్లేకుండా సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యే గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ లెక్కన పీచుపల్లి మొత్తం రూ.20 లక్షల ప్రోత్సాహక నిధులు అందనున్నా యి. ఈ నిధులను తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుం టామని ఆయా గ్రామస్తులు చెబుతున్నారు. ఈ మేరకు గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

# ఎన్నికల సంస్కరణలపై చర్చలు శూన్యం

జనంసాక్షి:పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యయామూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమిలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డుల నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్‌ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టంచేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు.




# ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు

**ఐదేండ్లలో 17లక్షల ఇందిరమ్మ ఇండ్లు**

**హుస్నాబాద్‌లో బహిరంగ సభలో మంత్రి వివేక్**

సిద్ధిపేట,డిసెంబర్3(జనంసాక్షి):ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఐదేండ్లలో 17లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. పేదల కోసం రేషన్ కార్డుపై సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్ని ÷ర్ అయ్యారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లుఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్లో కేసీఆర్ కుటుంబ సభ్యులు తమ ఆస్తులు పెంచుకుని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు మంత్రి వివేక్. బీఆర్ఎస్ అప్పులకు నెలకు రూ. 5 వేల కోట్ల మిత్తీలు కడుతున్నామని చెప్పారు. యంగ్ ఇండియా స్కూళ్లతో విద్యారంగంపై భారం తగ్గుతుందన్నారు. హుస్నాబాద్ లో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సర్కార్ చేసిన అభివృద్ధితోనే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలిచిందన్నారు వివేక్. కేటీఆర్ ఒక ఫెయిల్యూర్ లీడర్ అని..ఆయన నాయకత్వంలో పనిచేయాలో లేదో ఆ పార్టీ కార్యకర్తలు తెలుసుకోవాలన్నారు.



# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్.**

**కరీంనగర్, డిసెంబర్ 03 (జనంసాక్షి) :**బుధవారం రోజున హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కరీంనగర్ పట్టణం లోని 8 ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 375 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా విద్యార్థులకు అందించారు. ఇందులో భాగంగా సప్తగిరి కాలనీ హైస్కూల్లో 60, కేజీబీవీలో 41, రామ్ నగర్ హైస్కూల్లో 52, పద్మా నగర్ హైస్కూల్లో 13, దంగన్వాడి బాయ్స్ హైస్కూల్లో 65, మంకమ్మ తోట బాలికలు హై స్కూల్ లో 23, ఓల్డ్ హైస్కూల్లో 65, కోతి రాంపూర్ సవరన్ హైస్కూల్లో 56 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మధురమ్మ ట్రస్ట్ వారు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడము అభినందనీయమని తెలిపారు. ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ... ఈ విద్యా సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే 10,000 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొదటిరోజు నామినేషన్‌ల వెల్లువ

పెద్ద కొడప్గల్ డిసెంబర్ 03 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు నామినేషన్ వేయడానికి ప్రభుత్వం 6 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు 8 సర్పంచ్ నామినేషన్లు, 12 వార్డు నామినేషన్లు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పెద్ద కొడప్గల్ నుంచి 2, వడ్లం నుంచి 2, తలాబ్ తాండ నుంచి 1, అంజని నుంచి 1, విఠల్ వాడి నుంచి 1, పోచారం తాండ నుంచి 1 సర్పంచ్ నామినేషన్ వచ్చినట్లు తెలిపారు. అంజని నుంచి 4, కాటేపల్లి నుంచి 3, పెద్ద కొడప్గల్ నుంచి 2, విట్టల్ వాడి నుంచి 1, విట్టల్ వాడి తాండ నుంచి 2 వార్డు మెంబర్ నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు సస్పెండ్



పెద్ద కొడప్గల్ డిసెంబర్ 03 (జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ముగ్గురుని సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పెద్ద కొడప్గల్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికల సమయంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమలకు పాల్పడుతున్న నాయకులు నాగిరెడ్డి మాజీ సర్పంచ్, బస్వరాజ్ దేశాయ్, అంజనీ నాందేవ్ పటేల్ ను జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంతారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తునట్లు తెలిపారు. ఎవరైనా పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకం పాల్పడితే సస్పెండ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోహన్, సాయిరెడ్డి, మానిక్ రెడ్డి, సంజీవ్, పండరి, మధు, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, యువ నాయకులు ఫిర్దోస్, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణలో జాగ్రత్తలు: కలెక్టర్

హన్మకొండ,డిసెంబర్3(జనంసాక్షి):మూడో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ సూచించారు. మూడో విడత పంచాయతీ నామినేషన్ల పక్రియ బుధవారం నుంచి ప్రారంభం కాగా, దామెర మండల కేంద్రంతోపాటు ఓగ్లాస్‌పూర్ క్లస్టర్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ వేసే అభ్యర్థులు సరైన పత్రాలు జత చేసేలా చూడాలన్నారు. ఓటరు జాబితా నామినేషన్ కేంద్రంలో అందుబాటులో ఉంచాలని, ఎటువంటి లోపాలకు తావులేకుండా ఉండాలని అధికారులకు సూచించారు.